జాతీయస్థాయి పోటీలకు ట్రినిటీ విద్యార్థి

రాంచరణ్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 26 : ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన అండర్-17 టగ్ ఆఫ్ వార్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పెద్దపల్లి ట్రినిటీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థి టి రాంచరణ్ సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యాసంస్థల ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి బుధవారం తన స్వగృహంలో విద్యార్థి రాంచరణ్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. వచ్చే నెలలో ముంబైలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని, ట్రినిటీ విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఇక్కడ పీఈటీ రాకేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపిక

స్వర్ణలత

సంయుక్త

పెద్దపల్లి రూరల్, డిసెంబర్ 26: సీఎం కప్-2024 హాండ్ బాల్ పోటీల్లో పెద్దపల్లి మండలం అప్పన్నపేట విద్యార్థులు స్వర్ణలత, సంయుక్త రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం పురుషోత్తం, పీడీ డాక్టర్ వేల్పుల సురేందర్ తెలిపారు. ఈ మేరకు జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27 నుంచి 30 వరకు హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని వారు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామేశ్వర్, అశోక్, రాజేశ్వర్‌రావు, జ్యోతి, వాసంతి, మంజుల, శ్రీనివాస్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ధర్మారం,డిసెంబర్26: ధర్మారంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అథ్లెటిక్స్, ఫుట్ బాల్ ,హ్యాండ్ బాల్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథెటిక్స్ విభాగంలో టి మనోజ్ఞ 200 మీటర్లు, ఆర్.పవిత్ర 3,000 మీటర్లు, ఓ సౌజ్ఞశ్రీ 1,500 మీటర్ విభాగంలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఫుట్‌బాల్‌లో బీ అశ్రిత, జీ అశ్విత ఎం. వైష్ణవి, హర్షిణి ,రచన జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సాఫ్ట్‌బాల్ విభాగంలో బీ వైష్ణవి, హ్యాండ్ బాల్ విభాగంలో వైశాలి హనుమకొండలో ఈనెల 27 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని ఎంపిక మెదక్ లో రాష్ట్ర పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ప్రిన్సిపల్ ఈరవేణి రాజకుమార్ తెలిపారు.

ఎన్డీఆర్ఎఫ్ అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 26: గోదావరిఖనిలోని బీసీ బాలుర హాస్టల్‌లో గురువారం ఎన్‌డీఆర్ఎఫ్ బృందం దివ్యాంగులకు కమ్యూనిటీ అవగాహన కార్యక్రమంనిర్వహించింది. ఎన్‌డీఆర్ఎఫ్ టీమ్ కమాండెంట్ బబ్లూ బిశ్వాస్, అతని బృందం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఇక్కడ జిల్లా ఎఫ్ఆర్వో స్వర్ణలత, రామగుండం సీడీపీవో అలేఖ్య, మనోవైతన్య స్కూల్ ఆర్గనైజర్ పద్మావతి, హాస్టల్ ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలలో స్వచ్ఛభారత్

జ్యోతినగర్, డిసెంబర్ 26: మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బీజేపీ ఎన్టీపీసీ మండల శాఖ అధ్యక్షుడు మిట్టపల్లి సతీశ్ ఆధ్వర్యంలో గురువారం అన్నపూర్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లోని చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమండలో రామగుండం నియోకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేరుగు హన్మంత్‌గౌడ్,నాయకులు గాండ్ల ధర్మపురి, కోమల మహేశ్, తోట కుమారస్వామి, కొండపర్తి సంజీవ్, కోడూరి రమేశ్, గుండబోయిన భూమయ్య, సిలివేరి అంజి, తిరుపతి, సత్యనారాయణ, నర్సింగ్, చిరంజీవి, లింగ స్వామి, గణేశ్, శ్రీకాంత్, నరేశ్ ఉన్నారు.

ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం

న్యాయవాదిని సన్మానిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కోల్‌సిటీ, డిసెంబర్ 26: ఇటీవల ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన గోదావరిఖనికి చెందిన అడ్వకేట్ భాగవతుల శంతన్ కుమార్‌ను వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. గోదావరిఖని అదనపు జిల్లా న్యాయస్థానం, లేబర్, ఇండస్ట్రీయల్ ట్రిబ్యునల్ కోర్టుకు అదనపు గవర్నమెంట్ ప్లీడర్‌గా నియమితులైనట్లు తెలిపారు. కోర్టు పరిధిలో ప్రభుత్వం తరపున కేసులను వాదించి న్యాయాన్ని పరిరక్షించాలని కోరారు. సంస్థ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు పెద్దంపేట శంకర్, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, సలహాదారు రాజేందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వేముల రమేశ్ పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం చూపేదెన్నడో..?

- షాపుల కూల్చివేతతో రోడ్డున పడ్డ 15 కుటుంబాలు
- షాపింగ్ కాంప్లెక్స్‌లో ఇస్తామని మాట తప్పిన అధికారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- దిక్కుతోచని స్థితిలో చిరు వ్యాపారులు

లక్ష్మీనగర్‌లో ఇటీవల కూల్చివేతకు గురైన మొబైల్ షాపులు

కోల్‌సిటీ, డిసెంబర్ 26: గోదావరిఖని లోని ప్రధాన వ్యాపార కేంద్రమైన లక్ష్మీనగర్‌లో ఏళ్ల తరబడి మొబైల్ షాపుల నిర్వహణతో జీవనం కొనసాగిస్తున్న వ్యాపారులందరూ రోడ్డున పడ్డారు. అధికారుల అత్యుత్సాహం పర్యవసానంగా దాదాపు 15 కుటుంబాలు పస్తులు ఉంటున్నాయి. కూల్చివేతలకు సహకరిస్తే సమీపంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు తరలిస్తామని చెప్పిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పుడు మాట తప్పడంతో చిరు వ్యాపారులు ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో పడ్డారు. రోడ్డున పడ్డ తమ కుటుంబాల పరిస్థితిని ఏ ప్రజాప్రతినిధి పట్టించుకోవడం లేదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల లక్ష్మీనగర్‌లోని దాదాపు 15 మొబైల్ దుకాణాలను నగర పాలక అధికారులు కూల్చివేసిన సంఘటన విధితమే. అభివృద్ధి పేరుతో ఈ దుకాణాలను తొలగించాల్సి వస్తుందని అంతకుముందు నగర పాలక అధికారులు వ్యాపారులకు సూచించడంతో వారంతా కోర్టు నుంచి స్టే తీసుకవచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చక్రం తిప్పడంతో స్టేను కోర్టు వెకేట్ చేసింది. ఇక అధికారులు ఆగమేఘాల మీద మరుసటి రోజే 15 దుకాణాలను నేలమట్టం చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కూల్చివేతకు గురైన దుకాణదారులకు షాపింగ్ కాంప్లెక్స్ ఖాళీ స్థలంలో తిరిగి దుకాణాలు నిర్మించి ఇచ్చిన విధంగానే తమకు కూడా ప్రత్యమ్నాయం చూపించాలని కోరుతున్నారు.

ఫైనాన్స్‌లు కట్టలేక..స్టాక్ అమ్ముడుపోక

ఇదిలా ఉండగా, ఈ సంఘటనతో 15 మంది వ్యాపారులు ఒక్కసారిగా రోడ్డున పడ్డారు. రూ.లక్షలు ఫైనాన్స్ తీసుకవచ్చి స్టాక్ నిల్వ ఉంచుకున్న వ్యాపారులు ఆందోళనకు గురవుతున్నారు. రోజువారీ ఫైనాన్స్‌లు కట్టలేక... స్టాక్ అంతా అమ్ముడుపోక మానసిక క్షోభకు గురవుతున్నారు. దుకాణాలు నేలమట్టం చేస్తుండడంతో వ్యాపారులు తమ సామగ్రినంతా ఇళ్లకు తరలించారు. అటు దుకాణాల యజమానులకు ఇచ్చిన అడ్వాన్స్‌లు కూడా రాలేని పరిస్థితి నెలకొంది. ఈ దుకాణాలు తొలగిస్తే దగ్గరలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో గదులు కేటాయిస్తామని అధికారులు నమ్మబలికారు. అంతేగాక వ్యాపారులకు సౌలభ్యంగా ఆ గదుల్లో వైరింగ్ కూడా చేయించారు. ఇప్పుడు వైరింగ్ కూడా గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. దీంతో తాము ఏం చేయలేమని అధికారులు, ప్రజాప్రతినిధులు మాట మారుస్తున్నారని బాధిత వ్యాపారులు వాపోతున్నారు. దుకాణాలు నడిస్తేనే రోజువారీ ఫైనాన్స్‌లు కూడా చెల్లించలేని పరిస్థితి ఉండేదనీ, ఇప్పుడు దుకాణాలు పోయేసరికి ఫైనాన్స్‌లు ఎలా కడుతామని ఆవేదన చెందుతున్నారు. అదే స్థానిక ప్రధాన చౌరస్తాలోని ఆరు దుకాణాలు కూల్చివేయక ముందే వారికి సమీపంలో ఖాళీ స్థలంలో కాంప్లెక్స్ నిర్మించి ఇచ్చారనీ, తమ విషయంలో మాత్రం ప్రత్యామ్నాయం చూపించకుండానే కూల్చివేయడం తగదని పేర్కొంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని తమకు ప్రత్యామ్నాయం చూపించి ఆదుకోవాలని కోరుతున్నారు.

విధ్వంసమే మీ లక్ష్యమా?

సింగరేణి, రెవెన్యూ, మున్సిపల్ అధికారులను గుప్పిట్లో పెట్టుకొని ప్రజల ఆస్తులను విధ్వంసం చేయడమే ఈ నాయకుల లక్ష్యంగా ఉంది. పదేళ్లుగా ప్రజలు వీరిని దూరం పెట్టినందుకు ఇప్పుడు కక్ష తీర్చుకుంటున్నారు. అభివృద్ధి అనేది ఉన్నచోట జరగడం కాదు. నగరాన్ని విస్తరించేలా ప్రణాళికలు రూపొందించాలి. అంతేగానీ సామాన్య ప్రజల ఉపాధి కొల్లగొట్టి రోడ్డున పడేయడం కాదు. రామగుండం కార్పొరేషన్ ఎజెండాలో పొందుపర్చి సభ్యుల తీర్మానం అయ్యాక, ప్రజల దృష్టికి తీసుకు వచ్చి ఎక్కడైతే నష్టం జరుగుతుందో బాధితులకు మరోచోట పునరావసం కల్పించి అప్పుడు ముందుకు నడవాలి. వ్యాపారుల కడుపు కొట్టి రాక్షసానందం పొందడం సరికాదు. ఎన్నో ఏళ్లుగా ఈ షాపులపై ఆధారపడి కుటుంబాలను పోషించుకుంటున్న వారిని ఇప్పుడు అర్ధంతరంగా రోడ్డున పడేయడంతో వారు ఎలా బతుకుతారనే సోయి కూడా లేకపోవడం దురదృష్టకరం. పద్ధతి, ప్రణాళిక లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినట్లుగా అధికారులు వచ్చి బలవంతంగా దుకాణాలు, ఇండ్లు కూల్చడం క్షమించరాని నేరం. నాకు జరిగిన నష్టంపై న్యాయపోరాటం చేస్తా. షాపులు కోల్పోయిన ప్రతి ఒక్కరికి మరోచోట కేటాయించాలి.

వేముల అశోక్, బాధితుడు

కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహకరిస్తా

జూలపల్లి, డిసెంబర్26: మండల కేంద్రం లో రజక సంఘం కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి సహకరిస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ అన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సింహద్వార ప్రతిష్ఠాపన కార్యక్రమానికి రఘువీర్ సింగ్ హాజరై ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో రజక సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు నగునూరి నారాయణ, నాయకులు నగునూరి శంకర య్య, గంగిపల్లి ఎల్లయ్య, గంగిపల్లి భూమ య్య, గంగిపల్లి శ్రీనివాస్, గంగిపల్లి శంకరయ్య, ముక్కెర వెంకటేశ్, గంగిపల్లి రవీందర్, గంగిపల్లి రాజయ్య, గంగిపల్లి సంపత్, గంగిపల్లి వేణు, గంగిపల్లి మల్లయ్య, అలువాల నర్సయ్య, అలవాల భూమయ్య, గంగిపల్లి అశోక్, అరికోల్ల రమేశ్ పాల్గొన్నారు.

సింహద్వార ప్రతిష్ఠాపనలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు

కార్మికుల సంక్షేమానికి పోరాటాలు

పెద్దపల్లి టౌన్ : వేడుకల్లో నినాదాలు చేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సందానందం, నాయకులు

గోదావరిఖని, డిసెంబర్ 26: దేశంలో ప్రజా, కార్మిక వర్గ సంక్షేమానికి పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ పార్టీకి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. జీడీకె 1,3 ఇంక్లైన్‌లో గురువారం సీపీఐ శత వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన పార్టీ పతాకాన్ని ఎగువేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల సాధనకు పోరాటాలతో ప్రాణ త్యాగం చేసిన చరిత్ర సీపీఐకి ఉందన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ గని పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్,నాయకులు సిర్ర మల్లికార్జున్, కొప్పుల లింగ య్య, శ్రీఆకంత్, మహేందర్, దేవేందర్‌రెడ్డి ఉన్నారు.

పెద్దపల్లి టౌన్, డిసెంబర్26: ప్రజాస్వామ్య పరిరక్షణకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించారు. కేక్ కట్‌చేసి పంపిణి చేశారు. సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు స్వామి, ఉదయ్‌కుమార్, మానస్ కుమార్, శంకర్, ఓదెలు, నవీన్, లక్ష్మణ్, రవి, సదానందం, రమేశ్, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌సిటీ, డిసెంబర్ 26: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గోదావరిఖనిలోని స్థానిక భాస్కర్ రావు భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్, ప్రధాన చౌరస్తాలో రాష్ట్ర సమితి సభ్యుడు గోసిక మోహన్ అరుణ పతాకాలను ఎగురవేశారు. అలాగే నగరంలోని ఎల్‌బీనగర్, లెనిన్‌నగర్, కస్తూరిబాయ్ నగర్, ఫైవింక్లయిన్, బస్టాండ్ కాలనీ, పవర్‌హౌస్ కాలనీ, కొత్త కూరగాయల మార్కెట్‌తోపాటు పలు డివిజన్లలో సీపీఐ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో నాయకులు ఆరెల్లి పోచం, తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదెమ్మ, మాటేటి శంకర్, మార్కపురి సూర్య, రమేశ్ కుమార్, పడాల కనకరాజు, ప్రీతం, శనిగరపు చంద్రశేఖర్, మల్లేశ్, రేణుక, తిరుమల, కనకయ్య, చంద్రయ్య, జగన్, కరీం, నవీన్, రాజమ్మ, విజయ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా పుష్పాభిషేకం

మంథని, డిసెంబర్ 26: స్థానిక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం మహా పుష్పాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం వెల్లడించారు. మండల పూజను పురస్కరించుకొని ఉదయం నుచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

14న లక్ష పసుపుకొమ్ముల నోము

రామగిరి, డిసెంబర్ 26: సెంటినరీ కాలనీలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర పార్వతి సహిత నగరేశ్వర స్వామి ఆలయంలో జనవరి 14న సామూహిక లక్ష పసుపు కొమ్ముల నోము, కుంకుమపూజ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రావికంటి గుండయ్య తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు.

ఇబ్రహీంకు అంబేద్కర్ జాతీయ సోషల్ సర్వీస్ అవార్డు

కోల్‌సిటీ, డిసెంబర్ 26: గోదావరిఖనికి చెందిన ఇన్‌కం టాక్స్ ఆడిటర్ ఎండీ ఇబ్రహీం అంబేద్కర్ జాతీయ సోషల్ సర్వీస్ ఎక్స్‌లెన్సీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈమేరకు అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ మనీశ్ గవాయి, ప్రియాంక సాతె గురువారం ప్రకటించారు. జనవరి 3న న్యూఢిల్లీలోని మహారాష్ట్ర భవన్‌లో అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే సదస్సులో కేంద్ర సామాజిక సాధికారిక శాఖ మంత్రి రాందాస్ హత్వాలే, జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, మహిళా కమిషన్ చైర్మన్ విజయ కే.రహత్కర్‌ల చేతుల మీదుగా అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. సామాజిక సేవా రంగంలో చురుకైన పాత్ర పోషిస్తున్నందున ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

వధూవరులను ఆశీర్వదించిన కొప్పుల

వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి కొప్పుల

ధర్మారం, డిసెంబర్ 26: మండల కేంద్రానికి చెందిన నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు అమరపల్లి నారాయణ కుమార్తె వివాహ వేడుకకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరయారు. మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామంలోని మహేశ్వర ఫంక్షన్ హాల్‌లో వివాహం జరగగా వధూవరులు అనూష- శ్రీకాంత్ ను ఆశీర్వదించారు. ఆయన వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పూస్కూరు జితేందర్ రావు, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఎగ్గేలా స్వామి, కూరపాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, దేవి నళిని కాంత్, కొత్త మోహన్ తదితరులు ఉన్నారు.

కత్తితో దాడి: ఒకరికి గాయాలు

జ్యోతినగర్, డిసెంబర్ 26: ఎన్టీపీసీ అటోనగర్‌కు చెందిన ఎండి గాలిబ్ అనే వ్యక్తిపై గురువారం ఫిరోజ్ అనే వ్యక్తి కత్తితో దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. ఎన్టీపీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎండీ గాలిబ్ బయట మోటార్ వాహనాల వెల్డర్, ఫిరోజ్ ఎలక్ట్రిషన్. ఎండీ గాలిబ్‌కు రావాల్సిన డబ్బులను ఫిరోజ్‌ను అడుగడంతో స్థానిక ఆటోనగర్‌లోని సర్వీస్‌రోడ్‌లో ఇద్దరిమధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ఫిరోజ్ గాలిబ్‌ను పొత్తికడుపు లో రెండుసార్లు పోడిచి గాయపరిచాడు. తీవ్రంగా గాయపడిన గాలిబ్‌ను కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ దవాఖానకు తరలించారు. గాలిబ్ సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకొని విచారణ చెపట్టారు.

ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో భక్తులు

కమాన్‌పూర్, డిసెంబర్ 26: మండల కేంద్రంలోకి ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. వేకువజామున పాత ఆలయం నుంచి పోచమ్మ విగ్రహాన్ని పంబాల పూజారులు జమిడిక డప్పు చప్పుళ్ల మధ్య తీసి నూతనంగా నిర్మించిన ఆలయంలో పునఃప్రతిష్ఠాపన నిర్వహించారు. అనంతరం బోనాల ఉత్సవం నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యం సమర్పించారు. చివరగా బలి కార్యక్రమంతో ముగించారు. ఆలయం ఆవరణలో భక్తులకు అన్నప్రసాదం చేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

పెద్దపల్లి, డిసెంబర్26: లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో పట్టణంలోని సవేరా ఆప్టికల్స్‌లో గురువారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి కంటి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి కరీంగనర్ రేకుర్తి కంటి దవాఖానలో ఉచితంగా శస్త్ర చికిత్స చేయిస్తున్నామని లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ తెలిపారు.కార్యక్రమంలో అప్తాల్మిక్ అబ్దుల్ వాసే, తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేత

కమాన్‌పూర్, డిసెంబర్ 26: మండల కేంద్రంలోని ఐకేపీ సెంటర్‌లో జంగపల్లి అనిల్ అండ్ టీం ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలలో గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన దిలీప్ లెవల్స్ టీం మొదటి బహుమతి సాధించింది. సుందరం ఫౌండేషన్ అధ్యక్షుడు మల్లయ్య గురువారం బహుమతులు అందజేశారు. కెప్టెన్ టిప్పుకు మొదటి బహుమతిగా రూ.5వేలు అందజేశారు. ఇక్కడ కన్నూరి నగేశ్, చిప్పకుర్తి అరవింద్, చంద్రశేఖర్, మేడగోని శ్రీనివాస్ తదితరులున్నారు.

ఆర్జీ-2 ఏరియాలో డైరెక్టర్ పర్యటన

స్టోర్స్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 26 :సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ఎం,ఆపరేషన్స్) డీ సత్యనారాయణ ఆర్జీ-2 ఏరియాలో గురువారం పర్యటించారు. ఏరియా ఇంజినీర్ నర్సింహరావు, కార్పొరేట్ ఎక్స్‌ప్లోజివ్ జీఎం వైద్యతో కలిసి ఓసీపీ-3 ప్రాజెక్టు, సీహెచ్‌పీ, స్టోర్స్‌లో పర్యటించారు. స్టోర్స్‌లో మెటీరియల్ భద్రపరిచేందుకు సరిపడా షెడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సీహెచ్‌పీలో బంకర్ నిర్మాణ పనులను పరిశీలించారు. బొగ్గు రవాణాకు అనుగుణంగా పనులు వేగవంతం చేయాలని కోరారు. ఓసీపీ-3 ప్రాజెక్టు పని స్థలాలను పెంపొందిస్తూ యంత్రాల వినియోగాన్ని, పని గంటలను పెంచాలని ఆదేశించారు. యంత్రాల మరమ్మతుపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలని తెలిపారు. ఇక్కడ ప్రాజెక్టు అధికారి మధుసూదన్, రక్షణాధికారి సంతోష్, సివిల్ డీజీఎం ధనుంజయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

సాయం అందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

సుల్తానాబాద్, డిసెంబర్ 26 : సుల్తానాబాద్‌కు చెందిన కొయ్యడ భాను ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, హైదరాబాద్‌లోని వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల కోసం దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. బాధిత కుటంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి రూ. 30 వేలు భాను కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి సాయం అందించాలని మాజీ జడ్పీటీసీ, వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు డాక్టర్ అయిల రమేశ్ కోరారు. అసోసియేషన్ సభ్యులను 303 వాకర్స్ డిప్యూటీ గవర్నర్లు బుర్ర జగదీశ్వర్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ బీ రవీందర్, కార్యదర్శి మంద శ్రీనివాస్, సభ్యులు కందుకూరి ప్రకాశ్‌రావు, చొప్పరి సుమన్, పల్ల సురేశ్, కొలిపాక రవీందర్ పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై ఉద్యమ బాట

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబర్ 26 : సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ బాట పట్టినట్లు సీఐటీయూ కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ తెలిపారు. సింగరేణి సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన వాల్‌పోస్టర్‌ను గురువారం విడుదల చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల అమలుపై సంతకాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వినేశ్, రాజేశ్, తిరుపతి, శ్రావణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు

ప్రశంసాపత్రం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఓదెల, డిసెంబర్ 26: మృతి చెందిన తర్వాత నేత్రదానం చేయడం ద్వారా ఇద్దరు అంధులకు చూపును ఇచ్చిన వారవుతారని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి తెలిపారు. ఓదెలలో నేత్రదానం చేసిన బూర సదానందం సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. మృతుడి కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మూఢనమ్మకాలు వీడి చనిపోయిన తర్వాత కళ్లను దానం చేయాలని కోరారు. ఇక్కడ భారత్ గ్యాస్ డీలర్ క్యాతం సత్యనారా యణ, మేర్గు సారంగం, క్యాతం మల్లేశం, బైరి వినోద్ పాల్గొన్నారు.

కారును ఢీకొన్న లారీ

- ట్రాఫిక్‌కు అంతరాయం

పెద్దపల్లి టౌన్, డిసెంబర్26: పెద్దపల్లి-చీకురాయి క్రాస్ రోడ్డు రాజీవ్ రహదారి మూలమలుపు వద్ద గురువారం కారును లారీ ఢీకొన్న ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. కారు టైర్లు, డీజిల్ ట్యాంక్ పగలడంతో రోడ్డుపైన నిలింది. దీంతో రాజీవ్ రహదారిపై వెళ్తున్న ద్విచక్రవాహనాలు,